# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా
## ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ





తిమ్మాపూర్, జనతా న్యూస్ : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం తిమ్మాపూర్ మండలం నల్లగొండ లోని12 మంది నిరు పేదలకు ఇంటి స్థలం తో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికిముగ్గు పోసి, పట్టాలను ఆయన చేతుల మీదుగా లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు.

గత 10 ఏళ్లు గా బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరు పేదలకు ఇల్లు కట్టిస్తే బిఆర్ఎస్ కు మంట ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటికే నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇల్లు నిరుపేదలకు అందజేశామని అన్నారు. అలాగే నల్లగొండ గ్రామంలో స్థలం లేని ప్రతి ఒక్క నిరుపేదలకు ఇల్ల స్థలం ఇస్తామని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలో చేసిన అభివృద్ధి అందిస్తున్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే వివరించారు.

**ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా...**

నల్లగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నల్లగొండలోని శ్రీ సీతారామ లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రమాణ స్వీకారం చేయించారు. చైర్మన్గా రెండవసారి బండారిపల్లి లక్ష్మణ్, డైరెక్టర్లుగా గాజుల అంజయ్య, కందుకూరి లక్ష్మీరాజం, బూతుకూరి శ్రీనివాస్, జింక శ్రీనివాస్, కవ్వంపల్లి మహేష్, గోలి లక్ష్మీ నరసయ్య ప్రమాణస్వీకారం చేశారు. మొదటగా ఎమ్మెల్యే ఆలయానికి చేరుకోగానే ఆలయ ఈవో అనిల్ కుమార్, ఆలయ అర్చకుల ఆధ్వర్యంలోపూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆలయ కమిటీ చైర్మన్ బండారుపల్లి లక్ష్మణ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో రెండోసారి చైర్మన్గా తనకు బాధ్యతలు అప్పగించినందుకు.. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. ఇప్పటికే ఆలయ నిర్మాణం పూర్తి అయిందని.. త్వరలో గోపురం కూడా నిర్మించి భక్తులకు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. అంతకుముందు ఆలయ అభివృద్ధికి రూ.55,000 విరాలాన్ని నుస్తులాపూర్ మాజీ ఎంపిటిసి కొత్త తిరుపతిరెడ్డి,కొత్త రాజిరెడ్డిలు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో కర్ర శ్రీనివాస్ రెడ్డి, ఎంపిడిఓ విజయ్ కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండారి రమేష్, నాయకులు ఎస్ ఎల్ గౌడ్, మోర పెల్లి రమణారెడ్డి, శ్రీగిరి రంగా రావు, మొండయ్య, కుంట రాజేందర్ రెడ్డి, గొట్టిముక్కుల సంపత్ రెడ్డి, రోడ్డ సాగర్, బండారిపల్లి లక్ష్మణ్, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, మామిడి అనిల్, రెడ్డి గాని రాజు, చిట్టిబాబు, బూత్కూరి సంపత్,గాండ్ల శ్రీనివాస్, మార్క నరసయ్య, భూతుకూరి సంపత్, పారిపల్లి రాజిరెడ్డి, రాచపల్లి సరిత, తదితరులు ఉన్నారు.

# ఇందిరా మహిళా శక్తి బజార్

## మహిళా సాధికారతకు తెలంగాణ ప్రభుత్వ ప్రోత్సాహం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా స్వయం సహాయక బృందాలు (SHGలు) మరియు మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించే దిశగా "ఇందిరా మహిళా శక్తి బజార్" పేరుతో ఒక గొప్ప ప్రయత్నం ప్రారంభించింది. గత ఏడాది డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిచే ప్రారంభించబడిన ఈ బజార్, మహిళలు స్వయంగా తయారుచేసిన ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించడానికి ఒక ప్రత్యేకమైన వేదికగా మారింది. ఇది మహిళా పారిశ్రామికవేత్తలకు ఆర్థికంగా అండగా నిలవడమే కాకుండా, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

ప్రస్తుతం ఈ బజార్లో మొత్తం 106 స్టాళ్లు వివిధ రకాల ఉత్పత్తులతో కళకళలాడుతున్నాయి. చేనేత వస్త్రాలు, అద్భుతమైన పర్యవరణ అనుకూల ఉత్పత్తులు ,హస్తకళాఖండాలు, నాణ్యమైన లెదర్ ఉత్పత్తులు, రుచికరమైన తినుబండారాలు, ప్రత్యేకమైన పెంబర్తి కళాకృతులు మరియు గద్వాల చీరలు వంటి విభిన్న శ్రేణిలోని ఉత్పత్తులు ఇక్కడ లభిస్తున్నాయి. మహిళలు తమ స్వయం శక్తితో రూపొందించిన ఈ ఉత్పత్తులు వారి నైపుణ్యానికి, సృజనాత్మకతకు అద్దం పడుతున్నాయి.

తెలంగాణ ప్రభుత్వం మహిళా స్వయం సహాయక బృందాలకు పెద్ద మొత్తంలో బ్యాంకు రుణాలను అందిస్తూ, వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తోంది. దీని ఫలితంగా మహిళలు మరింత ఉత్సాహంగా తమ వ్యాపారాలను విస్తరించుకునేందుకు అవకాశం లభిస్తోంది.

ఇందిరా మహిళా శక్తి బజార్కు వచ్చే సందర్శకులను ఆకర్షించేందుకు సాంప్రదాయ నాట్య ప్రదర్శనలు మరియు ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిరంతరం ఏర్పాటు చేయబడుతున్నాయి. ఈ ప్రాంతంలో అనేక సాఫ్ట్వేర్ కంపెనీలు ఉండటంతో, అక్కడి ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉంది. ఇక్కడి ఉత్పత్తుల యొక్క విశిష్టతను మరియు వాటి నాణ్యతను వారికి తెలియజేస్తే, మహిళా పారిశ్రామికవేత్తలకు మరింత లబ్ధి చేకూరుతుంది. అదే సమయంలో, ఉత్పత్తుల యొక్క నాణ్యత ప్రమాణాలపై ప్రత్యేక శ్రద్ధ వహించడం కూడా చాలా ముఖ్యం.

రాష్ట్ర పంచాయత్ రాజ్ %డ% గ్రామీనాబివృద్ధి శాఖ మంత్రి సీతక్క గారి మరియు , సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, ఐఏఎస్ గారి మార్గదర్శకత్వంలో, స్పెషల్ ఆఫీసర్ సౌజన్య మరియు సేర్ప్ డైరెక్టర్ జాన్సన్ గారు ఈ బజార్ నిర్వహణను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో, రాష్ట్ర ప్రగతిలో మహిళల భాగస్వామ్యం మరింతగా పెరగాలనే ఆకాంక్షతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకువెళుతోంది.

ఇందులో భాగంగానే, శిల్పారామంలో గతంలో ఉన్న నైట్ బజార్ను "ఇందిరా మహిళా శక్తి బజార్"గా పునర్నామకరణం చేసి, డిసెంబర్ 5న గవర్నర్ గారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మరియు ఇతర ఉన్నతాధికారుల చేతుల మీదుగా ప్రారంభించారు.

ఇటీవల ఉగాది మరియు రంజాన్ పండుగల సందర్భంగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలోని మహిళా స్వయం సహాయక బృందాలు మరియు వ్యక్తిగతంగా ఉత్పత్తులు తయారుచేసే మహిళలు తమ వస్తువులను విక్రయించడానికి "మినీ సరస్" పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. మార్చి 17, 2025 నుండి మార్చి 29, 2025 వరకు కొనసాగిన ఈ కార్యక్రమంలో సెర్ప్, మెప్మా మరియు ఇతర సంస్థల ద్వారా ఎంపిక చేయబడిన మహిళలు పాల్గొన్నారు.

**సవాళ్లు మరియు సూచనలు:**

ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుండి వచ్చిన మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రభుత్వం ఉచితంగా స్టాల్స్ కేటాయించడమే కాకుండా, ఉచిత భోజన మరియు వసతి సౌకర్యాలను కూడా ఏర్పాటు చేసింది. అయితే, ఈ సౌకర్యాలు ఎంత కాలం కొనసాగుతాయనే విషయంలో స్టాల్ నిర్వాహకులు కొంత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రకటన చేస్తే వారికి భరోసా లభిస్తుంది.



బొడిగె సతీష్ కుమార్ గౌడ్- 9182227954

అంతేకాకుండా, స్టాల్స్ ఎంపిక ప్రక్రియ మరింత పారదర్శకంగా ఉండాలని మరియు కొత్త రకాల, నాణ్యమైన ఉత్పత్తులకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్వాహకులకు సూచిస్తున్నారు. విభిన్నమైన మరియు ఆకర్షణీయమైన ఉత్పత్తులు ఉంటే ఎక్కువ మంది వినియోగదారులు బజార్ను సందర్శించే అవకాశం ఉంటుంది. నాణ్యత నియంత్రణపై కూడా ప్రత్యేక దృష్టి సారించడం ద్వారా వినియోగదారుల విశ్వాసాన్ని పొందవచ్చు.మొత్తానికి, ఇందిరా మహిళా శక్తి బజార్ తెలంగాణ రాష్ట్రంలోని మహిళా పారిశ్రామికవేత్తలకు ఒక గొప్ప అవకాశాన్ని అందిస్తున్నప్పటికీ, దానిని మరింత విజయవంతం చేయడానికి పైన పేర్కొన్న సవాళ్లపై దృష్టి సారించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ ప్రోత్సాహంతో మహిళలు ఆర్థికంగా బలపడటమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధిలో మరింత క్రియాశీలక పాత్ర పోషించగలరు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



జనత న్యూస్ బెజ్జంకి : మండల పరిధిలోని బెజ్జంకి, లక్ష్మీపూర్, వడ్లూరు, రేగులపల్లి గ్రామాలలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను శుక్రవారం మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ పులి కృష్ణ, వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గ దామోదర్, కాంగ్రెస్ నాయకులు భైర సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాలీలు చేస్తే కఠిన చర్యలు

**బెజ్జంకి ఎస్సై బి. సౌజన్య.**




జనత న్యూస్ బెజ్జంకి : బెజ్జంకి మండల పరిధిలో సిపి ఆదేశానుసారం సిటీ పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున, బైక్ ర్యాలీలు, ఇతర ర్యాలీలు చేయకూడదని, చట్టాన్ని ఉల్లంఘించిన ఎడల నిర్వాహకులపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని, రాజకీయ పార్టీలు పోలీస్ శాఖకు సహకరించాలని బెజ్జంకి ఎస్సై బి. సౌజన్య శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు



జనత న్యూస్ బెజ్జంకి : కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి మరియు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలను బెజ్జంకి మండల కేంద్రంలో శుక్రవారం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కొలిపాక రాజు ఆధ్వర్యంలో మండల బిజెపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైదరాబాదులో.. రచయిత రావుల పుల్లాచారి "గుప్పెడు గంధం" కథా సంపుటి ఆవిష్కరణ

## ఆవిష్కరించిన విశ్రాంత ఐఏఎస్ కేవీ రమణాచారి



హుజురాబాద్, జూలై 11 జనతా న్యూస్: హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రసిద్ధ కవి, రచయిత రావుల పుల్లాచారి రచించిన "గుప్పెడు గంధం" కథా సంపుటిని గురువారం హైదరాబాదులో విశ్రాంత ఐఏఎస్ అధికారి కేవీ రమణాచారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రచయిత రావుల పుల్లచారి తో పాటు కేంద్రీయ విశ్వవిద్యాలయ విశ్రాంత ఉపన్యాసకులు డాక్టర్ డి.ఎస్.ఎన్ మూర్తి, కాళోజి పురస్కార గ్రహీత పద్మ విభూషణ్ అమ్మంగి వేణుగోపాల్, ద్రవిడ విశ్వవిద్యాలయ విశ్రాంత ఉపన్యాసకులు డాక్టర్ పులికొండ సుబ్బాచారి, తెలంగాణ రాష్ట్ర విశ్వకర్మ అధ్యక్షులు డాక్టర్ వేములవాడ మదన్మోహన్ ఆచార్య, ఎం దయానంద చారి, పెద్దూరి వెంకట దాసు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేవీ రమణాచారి మాట్లాడుతూ.. హుజురాబాద్ కు చెందిన రచయిత పుల్లాచారి రచించిన కథా సంపుటిని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని అన్నారు. రావుల పుల్లా చారి కలం నుండి ఎన్నో కథలు జాలువారాయని, హృదయాన్ని కదిలించే ఎన్నో కథలని ఆయన రాసారని ప్రశంసించారు. ఆయన కథలు సామాన్య, మధ్యతరగతి, నిరుపేద కుటుంబాల పరిస్థితిని కళ్ళకు కట్టినట్టు చూపిస్తాయని గుర్తు చేశారు. ఆయన కథల్లో మంచి సందేశం, సామాజిక స్పృహ ఉంటాయని, ఆయన నంది నాటక అవార్డుతో పాటు ఎన్నో అవార్డులు అందుకున్నారని అన్నారు. ఆయన రచించిన రచ్చబండ నాటకం రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శితమైందని, విమర్శకుల ప్రశంసలు అందుకుందని అన్నారు. ఆయన మరిన్ని కథలను జనంలోకి తీసుకురావాలని, చైతన్యం కలిగించాలని కోరారు. రచయిత రావుల పుల్లాచారి మాట్లాడుతూ.. అందరి సహకారం ప్రోత్సాహం వల్లనే తాను కథలను రాయగలిగారని, రమణాచారి చేతుల మీదుగా కథా సంపుటి ఆవిష్కరణ జరగడం సంతోషంగా ఉందని అన్నారు. గుప్పెడు గంధం రచయిత పుల్లాచారిని ఇండిపెండెంట్ జర్నలిస్ట్ ఆవునూరి సమ్మయ్య, విశ్రాంత వార్డెన్లు వంగల హనుమంతు గౌడ్, మోకిల రాజేందర్, కాజీపేట కృష్ణ ప్రసాద్ తదితరులు అభినందించారు.




# అల్ఫోర్స్ టైనీ టాట్స్లో ఘనంగా కెప్టెన్స్ వైస్ కెప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవం

కరీంనగర్,జనతా న్యూస్: విద్యార్థులకు పాఠశాల స్థాయి నుండే నాయకత్వ లక్షణాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలని మరియు వారికి నాయకత్వ లక్షణాలను అలవర్చుకునేందుకు అవకాశాన్ని కల్పించాల్సిన అవసరం ఎంతగానో ఉందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీటాట్స్ ప్రాంగణంలో నిర్వహింపబడిన వివిధ విభాగాల క్యాప్టెన్స్ & వైస్ క్యాప్టెన్స్ ప్రమాణ స్వీకారోత్సవానికి శుక్రవారం ముఖ్యఅతిథిగా హాజరైనారు.

ధ్రువ విభాగం కెప్టెన్ & వైస్ కెప్టెన్ : వి అభిరుత్విక్ & ఎం. సాయి రిశ్వంత్
లక్ష్యా విభాగం కెప్టెన్ & వైస్ కెప్టెన్: టీ.సాకేత్ & పి.శివభార్గవ్
సరస్ విభాగం కెప్టెన్ & వైస్ కెప్టెన్: బి.శివ సాయి ఆదిత్య & ఏ కతీక
తేజస్ విభాగం కెప్టెన్ & వైస్ కెప్టెన్: ఆర్. రాహుల్ & సుమయ్య సాదఫ్
నూతన ఎన్నికైన కెప్టెన్స్ & వైస్ కెప్టెన్స్ చే ప్రమాణం చేయించారు.

వేడుకగా నిర్వహించినటువంటి ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# వికలాంగుల సమస్యలపై పోరాటానికి ఎమ్మార్పీఎస్ సదా సిద్ధం

## ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు వడ్లూరి పరుశరాములు.



జనత న్యూస్ బెజ్జంకి : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో వికలాంగులకు ఇచ్చిన హామీలను మరిచిపోయి నిర్లక్ష్యం చేస్తున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆగస్టు 13న తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని మండల వికలాంగులు, ఎమ్మార్పీఎస్ నాయకులు విజయవంతం చేయాలని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు వడ్లూరి పరుశరాములు శుక్రవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులకు ఆసరా పెన్షన్స్ 6000 ఇస్తామని, స్థానిక సంస్థల్లో 5% రిజర్వేషన్లు కల్పిస్తామని, పూర్తి వైకల్యం కలిగిన వికలాంగులకు 15 వేల పెన్షన్ మొదలైన హామీలను అమలు పరచకుండా మోసం చేసిందని దీనికి నిరసనగా ఎమ్మార్పీఎస్ వికలాంగుల సమస్యలపై పోరాటానికి సదా సిద్ధంగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే జూలై 16న సిద్దిపేటలో జరిగే వి హెచ్ పి ఎస్, ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి మొదలైన సంఘాలతో జరిగే సన్నాహక సమావేశానికి మందకృష్ణ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఎంఆర్పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

